# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోంది..!

-విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల్లో ప్రజా వ్యతిరేఖతను మూటగట్టుకున్న వైసీపీ ప్రభుత్వం మార్చిలో జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువలేమని తెలిసి అక్రమాలకు పాల్పడుతోందని సీపీఐ పార్టీ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ఆరోపించారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పాతరేసిందని గెలుపే లక్ష్యంగా అడ్డదారులు తొక్కుతూ ప్రభుత్వ అధికారులను వినియోగించుకొంటూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తోందన్నారు. పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆర్జేడీ ప్రతాపరెడ్డి సభలు, సమావేశాలు, విందులను ఏర్పాటుచేసి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ప్రసాద్‌రెడ్డి సైతం ప్రభుత్వం బలపర్చిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తున్నారన్నారు. వీరిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశామన్నారు. సీయం జగన్మోహన్‌రెడ్డి 175 ఎమ్మెల్యేలు, 58 ఎమ్మెల్సీ స్థానాలు కూడా తమ పార్టీ అభ్యర్థులే గెలవాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగులను వాడుకొని అవినీతి, అక్రమాలకు తెర లేపారన్నారు. ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగుల హక్కులకై పోరాటాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి, తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఏఐటీయుసీ నాయకులు చెన్నరాయుడు, నాయకులు పార్వతీప్రసాద్, తలారి మల్లికార్జున, సుల్తాన్, రమేష్, రమణ, మల్లేష్, నాగరాజు, రాజు, చిరంజీవి, వన్నూరమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్నకు టీడీపీ ఘన నివాళి

-ఆయన పార్టీకు, అభిమానులకు తీరని లోటన్న నాయకులు



దివంగత నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : సినీ నటుడు నందమూరి తారకరత్నకు తెలుగుదేశం పార్టీ ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నందమూరి తారకరత్న చిన్నవయసులోనే గుండెపోటుకు గురై ఆరోగ్యం క్షీణించి మరణించడాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఆయన మరణం టీడీపీకు, సినీపరిశ్రమకు తీరని లోటని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవినేని పురుషోత్తం, మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, చిన్నముష్టూరు రాంబాబు, సీతారాములు, పెద్దకోట్ల రాజేష్, కొంకా సిద్దప్ప, ఖలంధర్, సుధాకర్, రామాంజినేయులు, రామకృష్ణ, ఆనంద్, శంకర సుదర్శన్, ఈడిగ వేణు, నిమ్మల ప్రసాద్, ఈడిగ విశ్వనాథ్, సన్నా, రహంతుల్లా, తాజుద్దీన్, పామిడి నూర్, షమ్ము, బుడెన్, షేక్షావలి, ప్యారం భరత్ మీనుగ ఓబులేసు, కుమారస్వామి, ధన, వడ్డేబాబు, లాలుస్వామి, కురుబ రమేష్, బన్ని, శివ, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఉత్సవమూర్తులకు వెండి ఆభరణాల వితరణ

-రూ.1.5 లక్షల వ్యయంతో చేయించిన విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి శ్రీధర్‌రావు దంపతులు



దాతలు సమర్పించిన ఉత్సవ విగ్రహాల వెండి ఆభరణాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయానికి కర్నాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శ్రీధర్‌రావు, విజయలక్ష్మి దంపతులు 1,52,000 రూపాయలు విలువైన 2 కేజీల 627 గ్రాముల బరువుగల వెండి ఆభరణాలు అందించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆభరణాలను ప్రదర్శించి వివరాలు వెల్లడించారు. శ్రీవారితోపాటు శ్రీదేవి, భూదేవిల ఉత్సవ విగ్రహాలకు అలంకరించడానికిగాను 17 భాగాల ఆభరణాలు 3 కిరీటములు, 3 వక్షస్థలాలు, 6 హస్తాలు, రెండు శంకుచక్రాలు, 3 పాదస్థిరాలు అందులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, జూనియర్ అసిస్టెంట్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయ హోమాన్ని అడ్డుకుంటాం

- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ యజమల



మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ యజమల

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఈ మధ్య కాలంలో ఎస్కేయూలో దాదాపు 25 మంది మరణించడం జరిగింది. ఈ మరణాల నుంచి యూనివర్సిటీ ఉద్యోగులని రక్షిస్తామని ఎస్కేయూ ఉపకులపతి మృత్యుంజయ హోమాన్ని చేయాలని నిర్ణయించి అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వడాన్ని నిరసిస్తూ స్తానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల పాత్రికేయుల సమావేశం నిర్వహజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యా విధానంని అనుసరిస్తూ తమ మేధస్సుతో పరిశోధనలు చేసేవిధంగా విద్యార్థులని తయారు చేయాల్సిన విశ్వవిద్యాలయాన్ని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అందవిశ్వాసాలపై, మూఢ నమ్మకాలపై తీసుకెళ్లే విధంగా ఈ నెల 24న నిర్వహించబోయే మృత్యుంజయ హోమం కార్యక్రమాన్ని అడ్డుకుంటామని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల తెలిపారు.

# హామీ పత్రాలు ఇచ్చిన అందరికీ పట్టాలిచ్చి స్థలాలు చూపాలి

-మండల రెవిన్యూ కార్యాలయం ముందు టీడీపీ ధర్నా

-లబ్దిదారులకు మోసం చేయాలని చూస్తే దశలవారి ఆందోళనలు



డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబుకు వినతిపత్రం అందిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఇంటిస్థలాల కోసం సేకరించిన భూమి కోర్టు కేసులో ఉందన్న కారణంగా కేసు పరిష్కారం కాగానే పట్టాలిస్తామని ప్రభుత్వం హామీ పత్రాలు ఇచ్చిన పట్టణంలోని 566 మంది పేద లబ్దిదారులందరికీ పట్టాలిచ్చి స్థలాలు చూపి తీరాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. అధికార వైసీపీ నాయకులు వారికి కావలసిన ఆ పార్టీకు అనుకూలంగా ఉన్న వారి నుండి హామీ పత్రాలు సేకరించి వారికి మాత్రమే గుట్టుచప్పుడు కాకుండా పట్టాలు ఇవ్వాలని చూస్తోందని ఆరోపిస్తూ అందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మంగళవారం పట్టణంలోని మండల రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజమైన పేదలకు మోసం చేయాలని చూస్తున్న అధికార పార్టీ కుట్రలపై అధికారులు తక్షణం స్పందించాలన్నారు. నాడు హామీ పత్రాలు పొందిన వారికి పట్టాలు అందేలా చూడని లేనిపక్షంలో లబ్దిదారుల తరుపున దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్ డి.రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, నాయకులు దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు, నర్రా కేశన్న, పి.రాజేష్, సుంకన్న, ఈడిగ వేణు, కె.ఖలంధర్, వరప్రసాద్, రమేష్, బాబు, ఖాధర్‌బాషా, శంకర సుదర్శన్, అనీల్, ప్యారం భరత్, రామాంజినేయులు, లాలుస్వామి, ఓబులేసు, విశ్వనాథ్, క్రిష్ణ, నిమ్మల ప్రసాద్, ఆనంద్, తాజుద్దీన్, రామక్రిష్ణ, సురేంద్ర, కొంకా సిద్దప్ప, సన్నా (ప్రతాప్), పామిడి నూర్, లాలుస్వామి, కుమారస్వామి, నాగరాజు, మహేష్, మీనుగో ఓబులేసు పాల్గొన్నారు.

# డీలర్లపై సరుకుల దిగుమతి చార్జీల భారం లేకుండా చూడండి

-సీఎస్‌డీటీకు విన్నవించిన ఏపీ ఎఫ్‌పీ షాపు డీలర్ల సంక్షేమ సంఘం



వినతిపత్రం అందిస్తున్న ఎఫ్‌పీ షాపు డీలర్లు

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండల లెవెల్ స్టాక్ పాయింట్ నుండి రేషన్ డిపోలకు వచ్చే సరుకుల దిగుమతి చార్జీల భారం లేకుండా ఆహార భద్రత చట్టం అనుసరించి 2019 మార్చి 8న కమీషనర్ ఇచ్చిన సర్క్యూలర్‌ను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చౌక ధరల దుకాణదారుల సంక్షేమ సంఘం కోరింది. పట్టణంలోని స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో మంగళవారం సంఘం మండల అధ్యక్షులు జి.బండయ్య, పట్టణ అధ్యక్షులు టి.గంగాధర్ తదితరులు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ డి.రమేష్‌బాబుకు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్క్యులర్ అమలు చేయాలని సంఘం హైకోర్టును ఆశ్రయించగా ఈ సర్క్యులర్ ప్రకారం డీలర్ వద్దనుండి హమాలీ చార్జీలు వసూళు చేయవద్దని డబ్ల్యూపీ 12222/2021 పిటీషన్‌లో 16వ తేదీన గౌరవ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ ఉత్తర్వులను అనుసరించి మార్చి 2023 నెలకు రేషన్ డిపోలకు చేరాల్సిన సరుకులను రేషన్ డిపోలో ఉచిత దిగుమతి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఎంఈఓ

కనగానపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ప్రైవేట్ స్కూల్ యాజమానులకు బస్సులను నడిపే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎస్సై హనుమంతరెడ్డి, మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ సివి .రమణ, మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ ఆధ్వర్యంలో వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ స్కూళ్ల యజమానులు కచ్చితంగా బస్స నడిపే డ్రైవర్‌కు 5 సంవత్సరాల అనుభవం ఉండాలని బస్సు డ్రైవర్‌తోపాటు ఒక అటెండర్ కూడా ఉండాలని బస్సులో ప్రథమ చికిత్స బాక్స్ ఉండే విధంగా చూసుకోవాలని పిల్లలను స్కూల్ నుంచి ఇంటికి చేర్చే వరకు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని చెన్నేకోట, మామిళ్లపల్లి, తగరకుంట, కనగానపల్లి, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# గ్రంథాలయం తనిఖీ చేసిన సంస్థ కార్యదర్శి పి.రమ



గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ

కనగానపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ వార్షిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పాఠశాలలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్నులు వసూలు చేయాలని మండల గ్రంథ్రాలయ అధికారి గోవిందుకు తెలియజేశారు. అలాగే 40 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణ పనులను ఆమెపరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. భవనం పనులు త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# రథోత్సవం సందర్భంగా 28 నుంచి జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్

-ఎస్‌కేఆర్‌సీ ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, కార్యదర్శి వి.శివప్ప

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పట్టణంలోని గవిమఠ సంస్థానంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి (శ్రీ కరిబసవస్వామి) రథోత్సవం సందర్భంగా ఈనెల 28, మార్చి 1,2 తేదీల్లో శ్రీ కరిబసవస్వామి రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రాంగణంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని క్లబ్ ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, కార్యదర్శి వి.శివప్ప మంగళవారం తెలిపారు. పోటీలో పాల్గొనే జట్టు 200 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి ఈనెల 26వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదీన పోటీలను గవిమఠం పీఠాధిపతి శ్రీ చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ప్రారంభిస్తారన్నారు. పోటీలో విన్నర్స్‌గా నిలిచిన జట్టుకు 10,116 రూపాయలు, రన్నర్స్ జట్టుకు 8,116 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు సెల్ నంబర్లు 99086 25717, 94925 54774కు సంప్రదించాలని కోరారు.

# బళ్లారిలో ఈఎస్ఐసీ వంద పడకల ఆస్పత్రిని తక్షణమే ప్రారంభించండి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అసంఘటిత కార్మికుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తిప్పేస్వామి, పవన్‌కుమార్‌లు

బళ్లారి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లాకు ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణం కోసం ఇప్పటికే భూమి మంజూరయ్యిందని, వంద పడకల ఈఎస్ఐసీ ఆస్పత్రిని త్వరగా ప్రారంభించాలని కర్ణాటక రాష్ట్ర కట్టడ నిర్మాణ, అసంఘటిత కార్మికుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తిప్పేస్వామి గడ్డే, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడినవారు ఈఎస్ఐ ఆస్పత్రి విషయంలో వరుసగా నాలుగు సంవత్సరాలుగా బాధిత కార్మికులపరంగా నిరాహారదీక్షలు చేపట్టి పోరాటం చేయగా, ప్రతిఫలంగా 2017లో ఆస్పత్రి మంజూరయ్యిందని పేర్కొన్నారు. 2021 అక్టోబర్ 1న ఈసీఐసీ వంద పడకల ఆస్పత్రి నిర్మించేందుకు భూమి కూడా మంజూరయ్యిందని, అయితే సదరు ఆస్పత్రిని నిర్మించేందుకు సుమారు రూ.వంద కోట్లు మంజూరయ్యిందని, కట్టడ నిర్మాణానికి సంబంధించి పనులు చురుగ్గా జరగడంలేదని తెలిపారు. దీనికి సంబంధించి కేంద్ర కార్మిక శాఖ మంత్రి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, బళ్లారి ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు, ఈఎస్ఐ అధికారులు, జిల్లా యంత్రాంగం పనితీరు చురుగ్గా లేకపోవడం వల్లేనని ఆరోపించారు. సుమారు 80 వేల మంది కార్మికులు తమకుటుంబవారసులతో మొత్తం 5.80 లక్షల మంది కార్మికులు ఉన్నారని, సదరు కార్మికుల నుంచి ప్రతినెలా రూ.2.70 కోట్లు నిధులు ఈఎస్ఐ కింద వేతనాల్లో కోత విధిస్తున్నారని, అయితే ఈఎస్ఐసీ కింద ఎటువంటి సౌలభ్యాలు కార్మికులకు లభించకపోవడం ఖండనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో ఈఎస్ఐ ఆస్పత్రి ప్రారంభించాలని డిమాండ్ చేసిన వారు, లేనిపక్షంలో ఉగ్రపోరాటం చేపడతామని హెచ్చరించారు.

# సార్వజనికుల ఫిర్యాదులు స్వీకరించకపోతే పోలీసులపై చర్యలు తప్పవు

- రాష్ట్ర ఏడీజీపీ అలోక్‌కుమార్



జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏడీజీపీ అలోక్‌కుమార్

బళ్లారి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ; జిల్లా ఎస్పీ కార్యాలయం లో రాష్ట్ర పోలీసు ఏడీజీపీ అశోక్‌కు మార్ నేతృత్వంలో సార్వజనిక ఫిర్యాదు ల సభను మంగళ వారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖతో ప్రజలు సహకారం అందించాలని సంఘ వ్యతిరేఖ, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా సార్వజనికులు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం అందించాలని, కొన్ని సమస్యలు పోలీసుల వరకు రాకపోయి ఉండవచ్చు. అయితే సార్వజనికులు ప్రజా సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం చేరవేసి సహకరించాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వద్దకు ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు ఎటువంటి పరిస్థితుల్లో వెనుకాడకూడదని, ధైర్యంగా స్టేషన్‌లకు వెళ్లి ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు. స్టేషన్‌లలో పోలీసు సిబ్బంది, ఎస్ఐ, సీఐలు సహకరించనిపక్షంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇదే సందర్భంలో నగరంలోని వివిధ వార్డుల నుంచి వచ్చిన సార్వజనికులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఏడీజీపీ అలోక్‌కుమార్‌కు వివరించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు హుమయూన్‌ఖాన్ కొన్ని నెలల్లో రాష్ట్రంలో విధానసభ ఎన్నికలు జరుగుతుండడం వల్ల బళ్లారి జిల్లా ఆంధ్రా సరిహద్దున ఉన్నందున అదనంగా చెక్‌పోస్టులను స్థాపించాలని, తద్వారా ఆంధ్రా నుంచి అక్రమంగా బ్లాక్ మనీ, ఇతర నిషేధిత వస్తువుల సరఫరా జరగకుండా నియంత్రించినట్లు అవుతుందని తెలపగా, అందుకు స్పందించిన ఏడీజీపీ ఆంధ్రా సరిహద్దున గల ప్రాంతాల్లో చెక్‌పోస్టులు నిర్మించేందుకు జిల్లా ఎస్పీతో చర్చించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆంధ్రాళ్ సేవాసంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రౌడీషీటర్‌లపై నిఘావేసి ఉంచాలని, అలాగే జిల్లాలో మట్కా జూదం యథేచ్ఛగా జరుగుతున్నదని, గంజాయి, చౌకడిపోలకు చెందిన రేషన్‌బియ్యం అక్రమ రవాణా తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిపై నిఘావేసి కేసులు నమోదు చేయడంలో జిల్లా పోలీసుశాఖ సరైన చర్యలు తీసుకోవడంలేదని తెలపగా, అందుకు సమాధానమిచ్చిన జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు గంజాయి, రేషన్‌బియ్యం అక్రమ సరఫరా, రౌడీల కార్యకలాపాలపై నిరంతరం పోలీసుశాఖ సిబ్బంది నిఘావేసి ఉంచినట్లు, ఇప్పటికే పలుచోట్ల దాడులు నిర్వహించి అక్రమ గంజాయి రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎక్కడైనా అక్రమాలు, అక్రమ వ్యవహారాలు మీ దృష్టికి వచ్చి ఉంటే తనకు తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు నగరంలోని ట్రాఫిక్ సమస్య గురించి ఏడీజీపీ అలోక్‌కుమార్‌కు తెలపగా, ట్రాఫిక్ సమస్యను అరికట్టేందుకు తక్షణమే జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులతో చర్చ జరుపుతానని ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో కౌల్‌బజార్ ఫ్లై ఓవర్‌పై ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఎంతోమంది ప్రమాదాలు తీవ్రంగా గాయపడి మృతిచెందారని, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎస్ ఆకారంలో ఉండడం వల్లే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి సదరు ఫ్లై ఓవర్‌పై వన్‌వే రహదారిగా చేయాలని స్థానికులు కొందరు ఏడీజీపీ దృష్టికి తీసుకురాగా, ఈ విషయంపై జిల్లా ఎస్పీతో చర్చిస్తామని చెప్పారు. కర్ణాటక రక్షణవేదిక ప్రవీణ్‌శెట్టి వర్గం జిల్లా అధ్యక్షుడు రామంజిని మాట్లాడుతూ బళ్లారిలోని వివిధ కాలేజీల వద్ద విద్యార్థులకు గంజాయి సరఫరా జరుగుతుందని, అనేక మంది విద్యార్థులు క్లాసులకు హాజరుకాకుండా పార్కులు, నిర్జన ప్రదేశాలకు వెళ్లి గంజాయి సేవిస్తున్నారని, దీనిని నియంత్రించాలని కోరగా, ఏడీజీపీ దీనిపై పోలీసులచే పరిశీలన చేయిస్తామని, తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పెపరు. విద్యార్థులు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లాంటివి సేవించడం కనిపిస్తే పోలీసులు మాత్రమే కాదు, కుటుంబ పెద్దలు, తల్లిదండ్రులు గానీ తమ పిల్లలపై నిఘా వేసి ఉంచాలని ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్‌లు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ లోకేష్‌కుమార్, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, ఏఎస్పీ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏడికి వినతిపత్రం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిస్కరించాలని కోరుతూ ఎండిఎం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సి.జయమ్మ, యమ్.నాగమణి, శ్రామిక మహిళా నాయకులు శకుతల, రమాదేవి, యూనియన్ నాయకులు సరస్వతి, రంగమ్మ, పద్మావతిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఏడికి వినతిపత్రం అందజేశ్శారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మెనూ చార్జీలు పెంచకుండా మెనూలో మార్పులు చేస్తే ఎలా అన్నారు. వచ్చే నెల నుంచి రాగి జావా చేర్చారన్నారు. కార్మికులకు పనిభారం ఎక్కువైందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వంట చేస్తూ ప్రమాదానికి గురై చనిపోయిన యండిఎం కార్మికురాలు కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి మాతృభాషకే ఉంది

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్ది, ఆత్మ వికాసాన్ని కలిగించి, జాతి అభివృద్ధికి, దేశాభ్యుదయానికి సమర్థనిగా పనిచేసే శక్తి మాతృభాషకే ఉందని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥రాజేష్ మాట్లాడుతూ దేశంలో భాషలు ఎన్నివున్నా తేనెలొలికే సౌందర్యం తెలుగు భాషకే సొంతమన్నారు. పరిభాష జ్ఞానాన్ని సంపాధించుకొని మాతృభాషలోనే సంభాషించు అన్నారు. ఎన్ఏఏసీ కో ఆర్డినేటర్ డా॥హనుమంతరెడ్డి మాట్లాడుతూ మాతృభాష అంటే జాతిసంస్కృతి, ఆచార సంప్రదాయాలకు వ్యక్తి పరిపూర్ణ వికాసానికి దోహద పడుతుందన్నారు. ఆంగ్లఅధ్యాపకులు నారాయణస్వామిమాట్లాడుతూ తెలుగు పద్యాలను భావయుక్తంగా ఆలపించారు. తెలుగు అధ్యాపకులు గోపి మాట్లాడుతూ మాతృభాష విశిష్టతను వివరించి ప్రతి ఒక్కరూ మన వారసత్వ సంపద తెలుగుభాష సాహిత్య గ్రంథాలను పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు ప్రభాకర్, రామాంజినేయులు, రమేష్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, సురేఖ పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

-హాజరైన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

-400 మందికి రోగులకు పరీక్షలు, 70 మంది ఆపరేషన్లకై తరలింపు



ఈసీజీ పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



కంటి పరీక్షలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రంలోగల టీటీడీ కళ్యాణ మంటపంలో మంగళవారం జరిగిన ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, మోకాలు, భుజము, మెడిమ నమస్యలకు శస్త్ర చికిత్స మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. వజ్రకరూరు జెడ్పీటీసీ వశికేరి తేజేశ్వరి, కురుబ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వశికేరి రమేష్ దంపతుల ఆధ్వర్యంలో శాంతిరామ్ కంటి ఆసుపత్రివారి సౌజన్యంతో దివంగత మాజీ ఎమ్మెల్యే వి.గోపీనాథ్ ఆశీస్సులతో జరిగిన వైద్య శిబిరాన్ని ఉదయం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. వజ్రకరూరు జెడ్పీటీసీ వశికేరి తేజేశ్వరి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు అండగా ఉంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా 400 మందికి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ కంటి పరీక్షలు, ఇతర వైద్యులు, టెక్నీషియన్లు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్ కొలెస్ట్రాల్, ఇ.సి.జి, 2డి ఎకో, టి.యం.టి పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటి ఆపరేషన్ల కోసం 66 మందిని, గుండె ఆపరేషన్ల కోసం నలుగురిని ఎంపిక చేయగా జెడ్పీటీసీ తన సొంత ఖర్చుతో శాంతిరామ్ ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండల సర్పంచ్‌లు మోనాలిసా, శివాజీ నాయక్, కమలమ్మ, లక్ష్మయ్య, జగదీష్, సురేంద్ర, విజయ్, ఎంపీటీసీలు రామకృష్ణ, నారాయణ, నాయకులు హనుమంతరెడ్డి, వశికేరి మల్లికార్జున, రాజు, నారాయణప్ప, ఉస్మాన్, శ్యామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిడతల చంద్రమౌళిను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

-త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



మిడతల చంద్రమౌళిను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చేనేత నాయకులు మిడతల చంద్రమౌళిను మంగళవారం మాజీ ఎమెమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. సాయంత్రం ఆయన ఇంటికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే ఆరోగ్య గూర్చి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, వైసీపీ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను సన్మానించిన వడ్డేర్లు

-సీయం రెండు ఎమ్మెల్సీ స్థానాలు వడ్డేర్లకు కేటాయించడంపై హర్షం

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను వడ్డేర్లు మంగళవారం ఉరవకొండలో శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వడ్డేర సామాజికవర్గానికి చెందిన యేసు రత్నం, వెంకటరమణలకు గుంటూరు, కైకలూరు ఎమ్మెల్సీ స్థానాలను ఎమ్మెల్యే కోటా కింద కేటాయించినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వడ్డేర నాయకులు భీమేష్‌బాబు, ఆంజనేయులు, గోవిందరాజులు, మల్లికార్జున, హంపయ్య, బాలకృష్ణ, భీమలింగ, నాగరాజు, లాలుస్వామి తదితరులు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డిను సన్మానిస్తున్న వైసీపీకు చెందిన వడ్డేర్లు

06ATP27_06ATP27.qxd 21-02-2023 PM 10:44 Page 1



## ముష్టూరులో 21పొట్టేళ్ల చోరీ


చెదిరి వున్న ఇనుప తీగల కంచె

**బత్తలపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 21పొట్టేళ్లను ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన దర్శి సునీల్ అనే వ్యక్తి చుట్టూ కంచెను ఏర్పాటు చేసి 60పొట్టేళ్లను పెంచుతున్నాడు. సోమవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మందలోకి ప్రవేశించి 21పొట్టేళ్లను అపహరించుకు పోయారు. 21పొట్టేళ్ల విలువ రూ. 80వేలు వుంటుందన్నారు. గుర్తుతెలియన వ్యక్తులు గుంపులోకి ప్రవేశించినపుడు కుక్కలు మొరిగాయని, అయితే తాము ఆసమయంలో ఇంటిలో పడుకున్నామన్నారు. ఏవైనా జంతువులు వచ్చిన సమయంలో కుక్కలు మొరిగి వుంటాయిలే అని భావించి, పడుకున్నామన్నారు. మంగళవారం ఉదయం లేచి చూడగా కంచె తీసి వుందని, వాహనం గుర్తులు వుండడంతో చోరీ జరిగిన్లు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చామన్నారు. విషయం తెలయగానే పోలీసులు గ్రామానికి చేరుకుని చెదిరి వున్న కంచెను పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను ప్రజలకు వివరించండి..!

**-గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలి**

**-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి**


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


హాజరైన గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని సంక్షేమ పాలనను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి పార్టీను రాష్ట్రంలో మరొకమారు అధికారంలోకి తీసుకురావడానికి సైనికుల్లా పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో మంగళవారం ఉరవకొండ పట్టణ, మండలంలోని గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల శిక్షణా కార్యక్రమం జేసీఎస్ పట్టణ కన్వీనర్ బి.ఆసీఫ్, మండల కన్వీనర్ బి.తేజోనాథ్ అధ్యక్షతన వేరు వేరుగా నిర్వహించారు. తొలుత దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నేతలు నివాళుల ర్పించారు. అనంతరం కార్యక్రమంలో వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం రాష్ట్రంవైపు చూసేలా ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి సుస్థిర జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. నాడు చంద్రబాబు పాలనకు, నేడు జగన్మోహన్‌రెడ్డి పాలన మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరించి రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక విప్లవాన్ని తెలియజేయాలన్నారు. జగన్ ఆశయానికి అనుగుణంగా వచ్చే ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే స్థానాలను గెలువడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైసీపీ పట్టణ కన్వీనర్ సి.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలకు మరమ్మతులు

**-కృతజ్ఞతుల తెలిపిన భక్తులు**

వార్త ప్రభావం


వీధి దీపాలు వెలుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త :** పట్టణంలోని ఈశ్వరమ్మ ఆలయం రోడ్డులోని విద్యుత్ వీధి దీపాలకు మరమ్మతులు చేశారు. వీధి దీపాలు వెలుగక భక్తులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ 'ఈశ్వరమ్మ ఆలయం రోడ్డులో 4 రోజులుగా వెలుగని వీధి దీపాలు' అన్న శీర్షికన 'వార్త'లో మంగళవారం ప్రత్యేక కధనం వెలువడటంతో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ స్పందించారు. పంచాయతీ ఎలక్ట్రీషియన్లను పురమాయించి విద్యుత్ స్తంభాలవద్ద సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో వీధి దీపాలు వెలిగాయి. దీంతో భక్తులు ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగించే ప్రజలకు పంచాయతీ కార్యదర్శికు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపినేత పట్టాభిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి


ప్రభాతవార్తతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** టిడిపి అధికార ప్రతినిది పట్టాభి తన ఇంటి నుంచి కార్యాలయానికి బయల్దేరగానే రాడ్లతో పట్టాభి కారును దుండగులు ధ్వంసం చేశారన్నారు. దీంతో కారులో ఉన్న పట్టాభికి కూడా గాయాలయ్యాయి. పట్టాభిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం చరవాణి ద్వారా ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. టిడిపి నేత పట్టాభి రామ్‌పై విజయవాడలో దాదాపు 10 మంది దండగులు దాడికి పాల్పడ్డారన్నారు. పట్టాభిపై జగిరిజన దాడి పట్ల డిజిపి వచ్చి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 6 నెలల క్రితం కూడా తన కారుపై దాడి జరిగిందని, అయిన్పటికీ ఆ దాడిపై ఇప్పటికీ చర్యలు లేవని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలను బయటపెడుతున్నందుకే తనపై దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఏపీలో శాంతి భద్రతలు ఎలా దిగజారిపోయాయో ప్రజలు ఆలోచించుకోవాలని ఆయన తెలిపారు. వైసీపీ నేతలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గన్నవరం తెలుగుదేశ ంపార్టీ కార్యాలయంపై వంశీ అనుచరుల దాడి ఏపి రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోందన్నారు. పార్టీ కార్యాలయంలో వాహనాలకు నిప్పులు పెట్టడంతో పాటు ఫర్నీచర్ అద్దాలు ధ్వంసం చేయడం దారుణం న్నారు. పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి ఖండిస్తూ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## నేడు చింత ఫలసాయం వేలం

**అమరాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలో వలస గ్రామం నందు బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు చింత చెట్ల ఫల సాయం వేలం వేయనున్నట్లు గ్రామ కార్యదర్శి ఈరన్న, సర్పంచ్ నాగేవేణి జితేంద్ర తెలిపారు. మధ్యాహ్నం మద్దనకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ పరిధిలోనున్న చింత చెట్ల ఫలసాయాన్ని వేలం వేయనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ గోవిందప్ప గ్రామ కార్యదర్శి ఈరన్న తెలిపారు. ఆసక్తి గల వారు ప్రభుత్వం నిర్ణయించిన దరవత్తు చెలి ంచి వేలం పాటలో పాల్గొన్నాలన్నారు.

**24న అమరాపురంలో వేలం పాట :** ఈనెల 24న అమరాపురం గ్రామ పంచాయతీ లోని చింత చెట్ల ఫలసాయాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు గ్రామ సర్పంచ్ వాగేష్, గ్రామ కార్యదర్శి వీరన్న తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన దరవత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నాలని వేలం పాట దారులు గ్రామ పంచాయతీకి ఏలాంటి బకాయిలు ఉండరాదని వారు తెలిపారు.

## జలజీవన్ పనులను జర స్పీడు స్పీడు పెంచండి

**- అసలుకే ప్రారంభం కానీ కొన్ని గ్రామాలు**

**అగళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా జల జీవన్ మిషన్ కింద గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కొత్త పథకాన్ని గత మూడేళ్లక్రితం తెచ్చింది. దీని ఉద్దేశ్యం ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటికీ కొళాయిల ద్వారా నీరు అందించడం, ఒక గ్రామంలో బోరు లేకున్నా, బోరు తవ్వించి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం, మోటారు స్ట్రార్టర్లను అమర్చి ఆ ఇంటికి కొళాయి ద్వారా నీరు అందించడం దీని ఉద్దేశ్యం. ఆలూడి, కొమరేపల్లి, ముత్తేపల్లి తదితర గ్రామాల్లో కొంత వరకు పనులు జరిగాయి, కానీ మధూడి, పి.బ్యాడిగెర, అగళి, ఆర్‌జి.హళ్లి, నర్సాంబూది, ఇలా ఐదు లక్షల రూపాయలకు పైన పనులు మంజూరు అయ్యాయి. ఈ పనులను టెండర్ల ద్వారా దక్కించుకుని చేయాలి. ఐదు లక్షల లోపు ఉన్న పనులను రెజిల్యూషన్ ద్వారా ఆయా పంచాయితీ పరిధిల్లోనే పూర్తి చేసుకున్నారు. 5 లక్షలపైన ఉన్న ఈ పనులకు టెండర్లు పిలిచినా, టెండర్ల కోసం ఎవరూ వెళ్లని పరిస్థితి. ప్రస్తుతం జల జీవన్ మిషన్ కింద 60 లక్షల రూపాయలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ వద్ద ఉన్నాయి. టెండర్లు దక్కించుకుని సత్వరమే పనులు పూర్తి చేస్తే గ్రామాలకు మంచి నీరు అందించన వారు అవుతారు. ఈ జలజీవన్ మిషన్ పనులపై జరస్పీడు పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ డబ్బులు మంజూరు అయి నెలలు గడుస్తున్నా.. పనులే ప్రారంభించక పోతే ఇక గ్రామాల్లో కొళాయిల పరిస్థితి ఏందని అందుకే సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిదులు చొరవ తీసుకుని జల జీవన్ మిషన్ పనులను జాగ్రత్తగా, తొందరగా పూర్తి చేస్తే ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దిశగా ప్రయత్నాలను చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బిజేపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న బిజేపి నాయకులు

**మడకశిర ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;** బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం బిజేపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని స్థానిక ప్రగతి జూనియర్,డిగ్రీ కళాశాల, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల, సాయి అక్షర జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఎస్‌వైటిఆర్. డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటును వినియోగించుకోవాలని ఓటును ఎలా వెయ్యాలో అవగాహన కల్పిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ ఇంఛార్జ్ దొడ్డరంగేగౌడ్, ఉపాధ్యాయ సెల్ జిల్లా కోకన్వీనర్ పి.లక్ష్మీనారాయణ, పట్టణ కోశాధికారి కెఆర్వీ గుప్తా, మండల ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పెన్నప్ప, ఓబిసి మోర్చా బి.నారాయణప్ప, ఎస్సీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగరాజు, చీపులేటి నారాయణప్ప పాల్గొన్నారు.త

## గన్నవరంలో వైసిపి గూండాల దౌర్జన్యం ప్రజాస్వామ్యానికి చీకటిరోజు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

**మడకశిర ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;** కృష్ణజిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసిపి గూండాల దౌర్జన్యం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వల్లభనేని వంశీని ప్రశ్నించిన తెలుగు దేశం పార్టీ కార్యదర్శి దొందు చిన్నగారి పై దౌర్జన్యం చేయడమే కాకుండా ఆయన వాహనాన్ని తగలబెట్టడం ఆయన ఇంటి పైకి వెళ్లటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధికరా ప్రతినిధి పట్టాభి గారిని ఇప్పటికి పోలీసులు ఎక్కడికి తీసుకెళ్లారో తెలియక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పట్టాభిని తీసుకెళ్లింది పోలీసులే అయితే ఆవిషయాన్ని వెంటనే తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్లొటి ఆదినారాయణ, ప్రకాష్, రాజగోపాల్, క్రిష్టప్ప, మంజునాథ్, ఈశ్వర్‌సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీరో వడ్డీ కర్ణాటక బ్యాంకు ఖాతాలకు రాలేదే..!

**అగళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** డిఆర్‌డికె వెలుగు మహిళా సంఘాలకు ఐకెపి వారు సిఫార్సు చేసి బ్యాంకుల్లో రుణాలను ఇప్పిస్తారు. ఒక్కొ మహిళా సంఘ సభ్యులు 10 నుంచి 15, 20 మంది దాకా ఉంటారు. ఇలాంటి సంఘాల సభ్యులు స్వావలంభన సాధించాలన్న ఉద్దేశ్యంతో ఐకెపి సెర్ప్‌వారు బ్యాంకింగ్ కేసు కింద లక్షల్లో రుణాలు ఇప్పిస్తారు. అలాంటి మహిళా సంఘాల వారు ప్రతి వారం సమావేశాల్లో పాల్గొని కంతులను సక్రమంగా చెల్లించి, వడ్డీలను బ్యాంకులకు జమా చేస్తే అలాంటి సంఘాలకు ప్రభుత్వం వారు కట్టిన వడ్డీని ఐకెపి మండల సమాఖ్య అక్కడి నుంచి గ్రామ సమాఖ్యలకు అక్కడి నుంచి మహిళా సంఘాల సభ్యుల ఖాతాల్లోకి జీరో వడ్డీ జమా అవుతుంది. కానీ కర్ణాటక బ్యాంకు పరిధిలో ఉన్న సంఘాల వారికి రెండుమూడేళ్లుగా జీరో వడ్డీ జమా కలేదు. ఈ విషయమై ఐకెపి డిఆర్‌డిఎ ఎపిఎం సురేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగార కర్ణాటక బ్యాంకు ఆన్‌లైన్ ఖాతాలు సెర్ప్ ఖాతాల్లో ఆ పేరు లేక పోవడం కారణంగా వారికి జీరో వడ్డీ జమా కాలేదని ఏపిఎం తెలిపారు. కర్ణాటక బ్యాంకు ఖాతాలు, ఆన్‌లైన్ ఖాతాలు సెర్ప్ జాబితాలో లేని కారణంగా కర్ణాటక బ్యాంకు పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు జీరో వడ్డీని నష్టపోతున్నారని ఏపిఎం తెలిపారు.

## ఉపాధ్యాయునిపై ఎంఈఓకు ఫిర్యాదు

**అమరాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కె. శివరం గొల్లహట్టి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఆ గ్రామానికి చెందిన మహిళ రాధమ్మ పట్ల అనుచితంగా మాట్లాడాడని ఎంఈవో సత్యనారాయణకు ఆ మహిళతోపాటు పాఠశాల కమిటి, విద్యార్థుల తల్లిదండ్రులు వినతి సమర్పించారు. అదే విధంగా పాఠశాల కమిటి అధ్యక్షుడు కమిటి సిల్‌ను అడిగితే తనకు ఇవ్వలేదని ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దని వారు రాత మూలకంగా ఫిర్యాదు చేయడంతో ఇరువురితో ఎంఈఓతో చర్చించి గ్రామ సర్పంచ్ రాధమ్మ, చిత్తప్ప తదితరుల సమక్షంలో ఇరువురిని పిలిపించి విచారణ చేశారు. ఉపాధ్యాయుని పట్ల గ్రామ ప్రజలు ఫిర్యాదు చేయడంతో డిప్యూటేషన్‌పై నిద్రగట్ట పాఠశాలకు పంపుతామని తెలియజేయడంతో సమస్య సద్దుమునిగింది.

## ఎంఎల్‌సిగా రవీంద్రారెడ్డిని గెలిపించాలి


ఓట్లను అభ్యర్థిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల శాసనమం డలి వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని అభ్యర్థి సోదరుడు రమాకాం త్‌రెడ్డి, వైకాపా గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్ పీరా, గోవర్ధన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. గుత్తి, గుత్తిఆర్‌ఎస్‌లో మంగళవారం వైకాపా ఆధ్వర్యంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌కార్యాలయం, వార్డు సచివాలయాలు, పలు పాఠశాలల్లో వారు ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, మల్లయ్యయాదవ్, సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, ఫారుక్, రమణ, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు సునీల్, రామాంజి, దస్తగిరి, పెద్దమారెన్న, అబ్దుల్, బిసిసెల్ అధ్యక్షులు రాముయాదవ్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఫయాజ్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, డిష్ అన్వర్, రఫి, రాంభూపాల్‌రెడ్డి, రాజేష్, పగడాల మురళి, మహమ్మద్, మీడియా సెల్ కన్వీనర్ కరిడికొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి దేశానికి కీర్తిని తేవాలి

**-పాఠశాలకు జిహెచ్ విజయశ్రీ సరస్వతి, వినాయకుని విగ్రహాలు పంపిణీ**


విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** విద్యార్థి ఇష్టపడి కష్టపడి చదివి సొంత గ్రామానికి, చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకరావాలని జిహెచ్ విజయశ్రీ పిలుపునిచ్చారు. గోరంట్ల మండలంలోని కొండాపురం పంచాయతీ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం జిహెచ్ విజయశ్రీ, మాజీ డిజిపి అరవింద రావు సోదరుడు నాగరాజురావు ఇరువురు సరస్వతి, వినాయకుని విగ్రహాలను మరియు పూజా సామాగ్రి అందచేశారు. అనంతరం జిహెచ్ విజయశ్రీకి చదువు నేర్పిన గురువు రిటైర్డ్ ఉపాధ్యాయుడు మహమ్మద్‌అలీని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించి తనకున్న గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం గ్రామంలోని తోలుబొమ్మలాట కళాకారులు గోవిందప్ప, రత్నమ్మలకు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి దంపతులను, ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందచేశారు. అనంతరం జిహెచ్ విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. పుట్టిన గ్రామానికి మనవంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా మా గ్రామంలో వున్న పాఠశాలలో వున్న విద్యార్థుల కోసం సరస్వతి, వినాయకుని విగ్రహం అందచేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచు అనిత వెంకటరమణ, ఎంపిటిసి సునంద జయచంద్రారెడ్డి, విద్యాకమిటీచైర్మన్ వెంకటరమణమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మహమ్మద్‌అలీ, పంచాయతీ సెక్రటరీ శంకర, సచివాలయం సెక్రటరీ రాజశేఖర్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచు వెంకటరమణప్ప, గృహ సారథి లక్ష్మీనరసప్ప, చలపతి, హైదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవం


తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** అమ్మప్రేమలా స్వచ్ఛమైన చిన్నారి నవ్వులా అమృతం కంటే తియ్యనైనది తెలుగుభాష అని పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, కుళ్లాయిబాబు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. రాజుల హయాం నుండే తెలుగుభాషకు ప్రాధాన్యత వుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి ఫక్రుద్దిన్, నాగేశం, సంపత్, రామచంద్ర, ముల్లానజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి అంజినప్పను పరామర్శించిన శశిభూషణ్


అంజినప్పను పరామర్శిస్తున్న శశిభూషణ్ పటేల్

**రొద్దం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని కోగిర గ్రామానికి చెందిన ఎల్ఐసి అంజినప్ప అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్ అంజినప్ప ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకుని పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ సిద్దలింగప్ప, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి జావిద్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రియాజ్, మాజీ వైస్ ఎంపిపి సూరి, మాజీ డీలర్ వెంకటేష్, చౌడేష్, దోని లక్ష్మీనారాయణ, సన్న అంజినప్ప, ఐటిడిపి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా సిడిమాను ఉత్సవం


స్వామి వారి పూజల దృశ్యం


సిడిమాను దృశ్యం

**అమరాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలో హేమావతి గ్రామంలోని హేంజేరు సిద్దేశ్వరస్వామి బ్రహో త్సవాల్లో భాగంగా మంగళవారం సిడిమాను ఉత్సవం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయ అర్చకులు శివకుమార్‌స్వామి సిద్ధ లింగేశ్వర, సిద్దప్ప తదితరులు ఉత్సవమూర్తిని మేళ తాళాల మధ్య పూర్వ కాలం నాటి ఊయ్యాల మంటపంలో ఊరేగింపు నిర్వహించి ప్రతిష్టాపన చేశారు. పురాతన అచారాలకు అనుగుణంగా దేవాలయ కమిటి అధ్యక్షులు మంజునాథ్, ఈవోనాగేంద్ర ప్రసాద్‌రావు, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్‌కుమారస్వామి, పాపేగౌడ్ తదితరుల సమక్షంలో కట్టుబాట్లకు అనుగుణంగా సిడిమానును ఎక్కించే కార్యక్రమంలో మడకశిర సిఐ సురేష్‌బాబు, అమరాపరం ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకోవడం ప్రశాంతంగా సిడిమాను ఉత్సవం జరిగింది. మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి విచ్చేసి స్వామి వారి విశేష పూజలు నిర్వహించి సిడిమానోత్సవంలో పాల్గొని సిడిమాను ఎక్కి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కెంకెర, హేమావతి, గొల్ల మారెన్నపల్లితదితర గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి సిడిమాను కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లి కొడుకు ఆత్మహత్యాయత్నం


మృతి చెందిన ప్రశాంత్

**అమరాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అమరాపురం పట్టణానికి చెందిన బోయ నటరాజ్ కుమారుడు ప్రశాంత్ (14 ) భార్య అనసూయమ్మలు విషయం సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఇరువుని పరిస్థితి విషమయంగా ఉండడంతో బంధువులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడు ప్రశాంత్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తల్లి అనుసూయమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మడకశిర నుంచి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం,. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసుల ద్వారా పూర్తిసమాచారం అందాల్సి ఉంది.

## యదేచ్ఛగా మట్టినితోడేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువు

**-ప్రమాదకరంగా మారుతున్న నల్లమ్మస్వామి గుట్ట**


జెసిబిలతో యదేచ్ఛగా కొండను త్రవ్వకుంటున్న దృశ్యం


మట్టిని ఏస్థాయిలో తోడేశారో అద్దంపడుతున్న చిత్రం

**బుక్కపట్నం రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** మండల కేంద్రమైన బుక్కపట్నంలో నల్లమ్మస్వామి గుట్ట ప్రాంతంలో అనుమతులు లేకుండానే కొందరు బడాబాబులు యదేచ్ఛగా మట్టిని తోడుకొని అమ్ము కుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బుక్కపట్నం మండల కేంద్రానికి గ్రామ కంఠంగా ఉన్న సర్వే నెంబర్ 1747లో గల నల్లమ్మస్వామి గుట్ట వెనుక వైపును అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే జెసిబిలు, ట్రాక్టర్ల సహాయంతో యదేచ్ఛగా గుట్టను కొన్ని వందల క్యూబిక్ మీటర్ల మేర త్రవ్వకుంటున్న అధికారులు కళ్ళకు గంతలు కట్టినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కొండ ముందు భాగంలో నివాస గృహాలు ఉండగా వెనుకవైపు ఇష్టాను సారం త్రవ్వకాలు సాగిస్తుండడంతో కొండకు అనుకొని ఉన్న గృహాల యజమానులు తీవ్ర భయాందోళనలను వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా కొండచరియలు విరిగి పడి పైనుండి రాళ్ళవర్షం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ వెనుక భాగంలో దాదాపు రెండకెరాల విస్తీర్ణం మేర మట్టిని త్రవ్వకొని సొమ్ము చేసుకున్నా అటు మైనింగ్ అధికారులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులు కానీ స్పందించినక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిస్తుండడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. మామూళ్ళు అందుకున్న కారణంగానే రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మట్టి తోడడంమూలంగా అటు జీవరాసులకు ముప్పవాటిళ్ళడంతో పాటు, ఏదైనా పెను ప్రమాదం సంభవించి అధిక శాతం ప్రాణనష్టం సంబవించే దాఖలాలు లేకపోలేదు. ఈ విషయమై రెవెవన్యూ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో ఉన్నతాధికారులు కలుగజేసుకొని లాంటి దారుణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనాఉపేంక్షించేది లేదు

**-జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్**


పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

**కొత్తచెరువు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటివారినైనా చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భగా పోలీస్ నిర్వహణ, సిబ్బందిపనితీరు, వారియొక్క విధినిర్వాహణ ముఖ్యమైన కేసుల దర్యాప్తు, కేసు డైరీలు, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఇటీవల స్టేషన్‌లో సీజ్ చేయబడిన వాహనాలను లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని, స్టేషన్ పరిధిలో అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చోరీ కేసులలో రికవరీని పెంచాలని సూచించారు. బీట్‌లను పెంచి, క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదగా నడుచుకొని వారి యొక్క చట్టపరమైన సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వెంట పుట్టపర్తి డిఎస్‌పి టి.డి.యశ్వంత్, పుట్టపర్తిరూరల్ సిఐ జయనాయక్, ఎస్ఐ కె.ఎం.లింగన్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రాప్‌ఔట్ ఇంటర్ అభ్యర్థులకు అడ్మిషన్లు ప్రారంభం

**కొత్తచెరువు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ఉత్తర్వుల మేరకు జూనియర్ కళాశాల డ్రాప్ ఔట్ అభ్యర్థులు ఇంటర్మీడియట్ కోర్సులో అడ్మిషన్ల కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షిఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు సదరు అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎపి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 21వ తేది నుండి 27వ తేదిలోపు అలాగే పరీక్ష రుసుము చెల్లింపు మార్చి1వ తేది నుండి 7వ తేదిలోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భ్యర్థులు మరిన్ని వివరాల కొరకు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఓపెన్ స్కూల్ జిల్లా కార్యాలయం నందు సంప్రదించాల్సి ందిగా కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**బుక్కపట్నంరూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీసత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య అధ్యక్షత వహించి ప్రసంగించారు. మనిషి తన భావాలను వ్యక్తపరిచే ఒక సాధనం భాష అని, భూమిపై ఉన్న అన్ని జీవరాశుల్లో మానవుడు ఒక్కడే తన భావాలను మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతాడన్నారు. మనిషి తన మనస్సులోని భావాలను మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతాడని, ముఖభావంతో భావాలను బహిర్గతం చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయమే భాష అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, అధ్యాపకులు ఓబయ్య, వెంకటకృష్ణయ్య, చంద్రమోహన్, ఆనంద్, రాజశేఖర్, నాగేంద్ర, వెంకటేష్‌కుమార్, వినయ్,సిబ్బంది రామాంజులు, రమేష్, ఉదయ్‌శంకర్, హరీష్ అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వంటగది నిర్మాణానికి విరాళం

**రొద్దం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పెద్ద మంతూరు ఉన్నత పాఠశాలలో ఆ పంచాయతీకి చెందిన తిమ్మాపురం మల్లికార్జున శెట్టి వంటి గది నిర్మాణం కోసం రూ. లక్షా 16 వేలా 116లు విరాళం అందజేశారు. అడిగిన వెంటనే విరాళం ఇచ్చిన స్కూల్ సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

07ATP21_07ATP21.qxd 21-02-2023 PM 10:42 Page 1



# ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

పట్టణంలోని నూతన కూరగాయలమార్కెట్, గానుగవీధి, పోలీసుస్టేషన్ సర్కిల్, పాతమార్కెట్‌వీధి, బండామసీదువీధి, తదితర ప్రాంతాల్లో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులై వుండి పథకాలు అందనివారు వుంటే తెలపాలని అధికారులను కోరారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుపుతూ ముందుకు సాగారు. నీటి సమస్యలు వుంటే తెలపాలని ప్రజలను కోరారు. మార్కెట్‌యార్డులో పనిచేస్తున్న పలువురితో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతన కూరగాయల మార్కెట్‌లో వున్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం



మాట్లాడుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

**యాడికి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

బిసిల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యమని వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రాయలచెరువు గ్రామంలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఎల్‌సి అభ్యర్థుల ఎంపికలో బిసిలకు సింహభాగం కేటాయించడంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. బిసిల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 18 ఎంఎల్‌సి స్థానాలకు గాను 14 ఎంఎల్‌సి స్థానాలు మైనార్టీలు, బిసిలకు, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టిలను పట్టించుకోలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల వారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి వుంటారని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు సమన్వయకర్త తలారి నాగేష్, స్టోర్ డీలర్ జెసి రషీద్, పారిశ్రామికవేత్త రామకృష్ణ పరమహంస, రామరాజుపల్లి డీలర్ వడ్డె మల్లికార్జున, గోవాకు లక్ష్మినారాయణ, భోగాతి వెంకటనారాయణరెడ్డి, మూల హనుమంతురెడ్డి, కాకర్ల మహేంద్ర, ఉప్పర రంగనాథ్, శివారెడ్డి, విశ్వనాథ్, ఉపసర్పంచు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, ఎస్‌సి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# 23న మండల సర్వసభ్య సమావేశం

**యల్లనూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



రామచంద్రారెడ్డి

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 23వతేదీ గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. అలాగే జెడ్‌పిటిసి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, కో అప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# రైతులు ఈకెవైసి చేయించుకోవాలి

**పుట్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండలంలో ఇప్పటి వరకు ఈకెవైసి చేయించుకోని రైతుల వుంటే ఈ నెల 25లోపు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్లూరు మండలంలో ఇప్పటి వరకు 18384 ఎకరాలకు గాను 4746 మంది రైతులకు ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3941 మంది రైతులు ఈకెవైసి చేయించుకున్నారన్నారు. మిగిలిన 811 మంది రైతులు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఆయా రైతులు రైతు భరోసా కేంద్రంలో ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. లేకుంటే ఆయా రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ మరియు సున్నావడ్డీ పంట రుణాలు మరియు ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులు కారని ఆమె తెలియచేశారు.

# అధికారి బదిలీ అయ్యాడు... కానీ బోర్డులో పేరు మాత్రం మారలేదు...

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



బోర్డులో ప్రస్తుత అధికారి పేరు మార్చకుండా నిర్లక్ష్యంగా ఉన్న దృశ్యం

పథకాల గురించి, వివిధ విషయాల గురించి ప్రతి సామాన్య పౌరుడు స్వచ్ఛందంగా తెలుసుకోవాలంటే ఒక సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సమాచార హక్కు చట్టం ప్రతి కార్యాలయం వద్ద ఒక బోర్డు రూపంలో ఏర్పాటు చేసి ఆ బోర్డులో ఉన్న సమాచారం గురించి వివరించడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు ఆ బోర్డులో తెలియజేయడం జరిగింది. ఈ ప్రత్యేక అధికారి వివిధ కారణాల వల్ల బదిలీ అవ్వడం జరిగింది. కానీ సమాచార హక్కు చట్టం బోర్డులో ఆ అధికారి పేరు మారు ్చచేయకుండా మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తూన్నారు. స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంకు సంబంధించిన ఒక బోర్డు వద్ద ప్రజాసహాయక సమాచార అధికారి సీనియర్ సహాయకులు పి. రాజశేఖర్ గత కొన్ని నెలలక్రిందట బదిలీ కావడం ఆయన స్థానంలో కొత్త అధికారి రావడం కూడా జరిగింది. కానీ బోర్డులో అధికారి పేరు మారలేదు. కొంతమంది సమాచార హక్కు చట్టంకు సంబంధించిన ధరఖాస్తుల్నిపాతపేరు అలాగే ఉండగా ఎవరికి ఇవ్వాలని ఆందోళన చెందుతున్నారు. ఇంకనైనా సంబంధిత అధికారులు స ్పందించి ఈ బోర్డులో ఉన్నపేరును మార్చి సమాచార హక్కు చట్టంకు సంబంధించిన అధికారి ఎవరో తెలియజేయాలని మండల ప్రజల అభిప్రాయం.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**యాడికి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రంగులబట్టి వద్ద పేకాట ఆడుతున్న వారిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాటాడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1,10,500 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇరువురు పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు.

# అశ్వవాహనంపై విహరించిన పరమేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



అశ్వవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరసా ్వమి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం స్వామివారు అశ్వవాహనంపై విహరించారు. ఉత్స వాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సా ్వమివారికి, అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధరశర ్మ, శంకరయ్యశర్మ, గిరిశర్మలు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసీతారాములు, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి అశ్వవాహనంపై పురవీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



ఎస్ఐకి అంబేద్కర్ విగ్రహాన్ని అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మంగళ వారం రాయలచెరువు గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఎస్ఐకి అంద చేశారు. ఈ కార్య క్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇగుడూరు రాజా, యాడికి మండల కమిటీ సభ్యులు సిలువయ్య, బాణం కేశవ, పెద్దిరాజు, కుళ్లాయప్ప, బాలసుంకన్న, రాముడు, కుళ్లాయప్ప, ఆదినారాయణ, శ్రీరాములు, రామాంజి, ధన, రవి, నాగేంద్రప్రసాద్, రాజు, మధు, సుధాకర్, సుంకన్న, శీన, రాజా, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాలు విడుదల

**యల్లనూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తుంగభద్ర నికర జలాలల పరిరక్షణ కోసం చేపడు తున్న పాదయా త్రకు సంబంధించిన కర పత్రాలను మంగళవారం మండల కేంద్రంలో పాతపేటలో సీమ కృష్ణ రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 నుండి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేస్తున్న పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్వర్‌రెడ్డి, రఫ్ రామచంద్రారెడ్డి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యతో వ్యక్తి మృతి

**యాడికి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మృతి చెందిన శివశంకర్‌రెడ్డి

మండలంలోని చందన గ్రామానికి చెందిన మెకానిక్ శివశంకర్‌రెడ్డి కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అతి చిన్నవయసులో అకాల మరణం చెందడంతో ఇద్దరు చిన్న పిల్లలు, భార్య, తల్లి శోకసముద్రంలో మునిగి పోయారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచు కుమారుడు రామాంజినేయులు కుటుంబాన్ని ఓదార్చి 5 వేల రూపాయలను దహనసంస్కారాలకు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అశోక్, రంగనాథ్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులకు సలహాలు సూచనలిస్తున్న వైద్యులు

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల రెడిసెన్షియల్ హాస్టల్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తనిఖీచేసి హాస్టల్‌లో ఉండే పరిసరాల పరిశుభ్రతను, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్‌లు, వాటర్‌ట్యాంక్‌లను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులు హ్యాండ్ వాష్ వంటి ఆరోగ్య విషయాల గురించి సలహాలు సూచనలు తెలియపరచడం జరిగింది. అలాగే దోమల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఏచిన్న జబ్బు వచ్చినా వెంటనే మీ ప్రిన్సిపల్ మేడంకు తెలియజేసినట్లైతే మా ఆరోగ్య సిబ్బంది ఎవరో ఒకరు ఇక్కడకు వచ్చి ప్రథమ చికిత్స చేస్తామని తెలిపారు. అదేవిధంగా గతంలో మేము తనిఖీ చేసినప్పుడు చాలా మంది విద్యార్థులకు జలువు, దగ్గు ఎక్కువగా ఉన్నందున ఒక వారం సీతలపానీయాలను, తీపి పధార్థాలు వంటివి ఇవ్వకూడదని ప్రిన్సిపల్ మేడంకు మేము తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మినారాయణ, రాఘవేంద్ర, కస్తూర్బా గాంధీ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రూపారాణి, ఏఎన్‌యం శంకరమ్మ, రమేష్‌రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

**నల్లచెరువు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జోగన్నపేట దగ్గర ఉన్న రైల్వేట్రాక్ సమీపంలో మధ్యాహ్నం 12గంటల సమయంలో గుర్తుతెలియని 30 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహం లభ్యమయింది. పరిసర గ్రామస్తులు రైల్వే గేట్‌మెన్‌కు మృతుని సంఘటన గురించి తెలపగా ఈ సమాచారాన్ని రైల్వే ఉన్నతాధికారు రైల్వే ఎస్సైరహీంకు తెలపగా రైల్వే పోలీసు అక్కడిచేరుకొని మృతుని వివరాలు చేపడుతున్నారు.



రైల్వే పట్టాలపై రెండు భాగాలుగా పడి ఉన్న వ్యక్తి మృతదేహం

# పడమర ప్రాజెక్టులో అంగన్‌వాడీ కార్యకర్తలను విచారించిన ఆర్‌జెడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్‌ఆర్‌జెడి పద్మజ

అంగన్‌వాడీ కార్యకర్తలను విచారిస్తున్న ఆర్‌జెడి



**కదిరి టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

కదిరి పరమడ ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఇటీవల వచ్చిన అవినీతి ఆరోపణలపై ఐసిడిఎస్ కర్నూలు జోనల్ ఆర్‌జెడి పద్మజ మంగళవారం విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా అమడగూరు, ఓడిచెరువు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తల సమక్షంలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణకు వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రశ్నల రూపంలో అవినీతి అక్రమాలపై లిఖిత పూర్వక వివరణ ఇవ్వాల్సిందిగా అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు అందరూ తమతమ అంగన్‌వాడీ సెటర్ల పరిధిలో జరిగిన వాస్తవాలను లిఖిత పూర్వకంగా రాసి ఆర్‌జెడికి సమర్పించారు. ఈ నివేదికల ఆధారంగా సూపర్‌వైజర్లు, సీడిపిఓలపై తగిన చర్యలను తీసుకుంటామని ఆర్‌జెడి పద్మజ విలేకర్లకు వివరించారు. ఈ విచారణలో పడమర సిడిపిఓ వరలక్ష్మి, ఓడి చెరువు, అమడగూరు మండలాలకు చెందిన సూపర్‌వైజర్లు, జయమ్మ, లక్ష్మిదేవిలుతోపాటు ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌చే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హరీష్ పాఠశాల ప్రిన్సిపాల్

కదిరి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో సేవాభారతి ఆధ్వర్యంలో నడుపుతున్న మాదవ గురుకులంలోని విద్యార్థులకు మంగళవారం హరీష్ పాఠశాల ప్రిన్సి పాల్, మానస ధార ట్రస్టు వ్యవస్థాపకులు ప్రశాంత్, కిరణ్‌ల చేతులుమీదుగా రూ.50వేలు విలువగల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్పేస్ కళాశాల ప్రిన్సి పాల్ సరిత జ్ఞాపకార్థం ఈ మానసదార ట్రస్టు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ పాఠశాల కరస్పాండెంట్ పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**గాండ్లపెంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



విద్యార్థులకు మాతృభాష గురించి తెలియజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కే.సురేష్‌బాబు అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాష దినోత్స వాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభాషలో బోధన చిన్నారుల మానసిక వికాసానికి ఉపగయోపడుతుందని, అమ్మభాష కమ్మదనాన్ని ఎప్పటికీ మరువకూడదని, మాతృభాష ప్రాధాన్యత గురించి తెలియజేసి అమ్మభాషను గౌరవించాలని, మాతా పితలకు సేవ చేయాలని, మాతృభాషపై పట్టుసాధిస్తే ఏ భాషపై అయినా పట్టు సాధించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. అదేవిధంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్స వాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మాధవి, వెంకటలక్ష్మి, సిఆర్‌పి అన్సర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చైల్డ్‌లైన్ అడ్వైజరీ బోర్డు ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో చైల్డ్ లైన్ 1098 ప్రజా సేవా సమాజ్ కదిరి వారి ఆధ్వర్యంలో నంబులపూలకుంట తహసిల్దార్ అధ్యక్షతన ఈరోజు మండల స్థాయి బాల్యవివాహ నిరోధక, పర్యవేక్షణ మరియు చైల్డ్ లైన్ 1098 అడ్వైజరీ బోర్డును అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలంగా ఎన్‌పికుంట మండలాన్ని తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్చిందని బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, బాలలకు కాపాడాల్సి న బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేశారు. ముఖ ్యంగా బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. అందుకు ఈ బాల్య వివాహాలను నివారించేందుకుగాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఓ ఎంఎస్ సూచనల మేరకు ఈ రోజు మండల స్థాయిలో బాల్య వివాహ నిరోధక కమిటీ మరియు చైల్డ్‌లైన్ 1098 అడ్వైజరీ బోర్డును ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కమిటీ విధివిధానాల,నిర్మాణము, కమిటీ సభ్యుల బాధ్యతల గురించి తెలియజేశారు. ఆ కమిటీలో తహసిల్దార్ అధ్యక్షులుగా మరియు ఎంపిడిఓ ఉపాధ్యక్షులుగా, ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ మెడికల్ అధికారి కోకన్వీనర్‌గాను, మిగితా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తహసిల్దార్ తెలియజేస్తూ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బాల్య వివాహ నివారణకై తీసుకోవలసినటువంటి చర్యలను వివిధ స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు ఎలా చేయాలి అన్న విషయాలను వివరించారు. సిపిడిఓ రాధిక మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎలా నివారించాలి, బాల్య వివాహాలు చేసుకుంటే వాటి యొక్కనష్టాలు అనర్థాల గురించి తెలిపారు. 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు వివాహం చేయడం వల్ల కలిగే శారీరక,మానసిక ఒత్తిడి గురించి వివరించారు. మండల ఎంఈఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల చేసి పిల్లల భవిష్యత్తును కాపాడడంలో మా వంతు సహకారం తప్పనిసరిగా ఉంటుందని, బాల్య వివాహాలను నిలుపుదల చేసి వారిని మరల స్కూల్‌లో చదివించేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. నంబులపూలకుంట మండలం నందు ఈ బాల్య వివాహ నిరోధిక కమిటీని ఏర్పాటు చేసి ఈ రోజు ఇంత మంది అధికారుల సమక్షంలో పిల్లల యొక్కసమస్యలను చర్చించుకోవడం ఆనందకరమైన విషయం తెలపడం జరిగింది. చైల్డ్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి మాట్లాడుతూ కమిటీ భవిష్యత్తులో మండలంలో ఎక్కడ బాలల పట్ల వివక్షకు గురవుతున్న, బాల్యవివాహాలు జరుగుతున్నా, బాలలపై అత్యాచారాలు జరుగుతున్నా వాటిని ఎదుర్కొని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా కొనసాగుతుందని తెలియజేశారు. పిఎస్ఎస్ చైల్డ్‌లైన్ డివిజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతవరకు చేసినటువంటి మండల స్థాయి కమిటీలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అందరు అధికారులు మరియు కమిటీ సభ్యులు చురుకుగా స్పందిస్తున్నారని, బాలల సమస్యల పట్ల అందరూ అంకితబావంతో పని చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత సంవత్సరం చూస్తే ఉమ్మడి అనంతపురం జిల్లా బాల్య వివాహాల విషయంలో ప్రథమ స్థానంలో ఉన్నట్లుగా గణాంకాలు తెలియజేస్తున్నాయి. వీటిని అధిగమించాలంటే మండల స్థాయి మరియు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసుకొని వాటి ద్వారా బాల్య వివాహాలను నివారించడం ఒక్కటే మార్గం అన్నారు. ఎంపిడిఓ ఆదినారాయణ, మెడికల్ ఆఫీసర్ ఆసియా తెలుగు ఏపియం రమణప్పలు మాట్లాడుతూ ఈ కమిటీలకు ప్రాముఖ్యత చాలా ఉందని, ఈ కమిటీల ద్వారానే బాల్య వివాహాలను మనం అరికట్టవచ్చునని సభ్యులందరూ ఎవరికి సమాచారం తెలిసినా ఆ బాల్య వివాహంగురించి మిగితా సభ్యులందరకి ఇప్పుడు చేయబోయే వాట్సప్ గ్రూప్‌లో అందరూ పోస్ట్ చేస్తే అందరం కలిసే బాల్య వివాహాలను ఆపగమలని తెలిపారు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆర్‌డిఓ



పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**గాండ్లపెంట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మార్చి 13వ తేదిన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ బూతులను మంగళవారం కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను ఆర్‌డిఓ సందర్శించారు. ముఖ్యంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వేరువేరుగా పోలింగ్ బూతులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన పాఠశాల గదులను పరిశీలించారు. మండలంలో 672 మంది పట్టభద్రులు, 25 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నట్లు తహసిల్దార్ రవి ఆర్‌డిఓకు వివరించారు. ఆర్‌డిఓ వెంట విఆర్‌ఓలు రమణ, అమానుల్లా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



ఉపాధి హామీ పనులను పరిశీస్తున్న ఎంపిడిఓ

**నల్లచెరువు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అల్లుగుండు పాలకమ్మ చెరువులో ఉపాధి హామీ పథకంలో భాగంగా అమృత్ సరోవర్ స్కీం ద్వారా జరుగుతున్న పనులను మంగళవారం ఎంపిడిఓ శంకుతల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధి హామీపథంలో పనిచేసే కూలీలకు దినసరి వేతనం 257 రావాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కూలీలను ఇంకా ఎక్కువ శాతం పెంచాలని, టిఏ,ఎఫ్ఏలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఓ మంజుల, ఈసి బాలూనాయక్, టిఏ గంగాధర్, జహీర్,ఎఫ్ఏలురమణ, విశ్వనాథరెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

# గంగామతస్థుల కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్

**బళ్లారి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త**




పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న గంగామతస్థుల సమాజం ప్రముఖులు

రాష్ట్రంలో సుమారు మూడు దశాబ్దాలుగా గంగామతస్థులు (బెస్తలు) ఉప కుల జాతులైన కోలి, బార్కి, మొగవీర తదితర బెస్త జాతుల్ని షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) జాబితాలో చేర్చాలన్న తమ పోరాటానికి ఇప్పటివరకు న్యాయం లభించలేదని, వెంటనే తమను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని కర్ణాటక రాష్ట్ర గంగామతస్థుల సంఘం అధ్యక్షుడు డా.బి. మౌలాలి డిమాండ్ చేశారు. మంగళవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన గత నాలుగు సంవత్సరాల్లో ప్రధానమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక మంది మంత్రులు, ఎంపీలకు ఈ విషయంపై వినతి పత్రాలు అందజేసి కోరినా ఎటువంటి ప్రయోజనం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేపల పెంపకం, అమ్మకం వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గంగామతానికి చెందిన ప్రజలు కర్ణాటక రాష్ట్రంలో సుమారు 26 లక్షల మందికి పైగా ఉన్నారన్నారు. 98 శాతం మంది నేటికీ పేదరికంలో ఉన్నారని, విద్య, రాజకీయం, సామాజిక రంగాల్లో తమ సమాజం వెనకబడి ఉన్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తమ గంగామతస్థుల ప్రజలకు ఎటువంటి సహాయ, సహకారం అందించడంలేదని, కేవలం ఎన్నికల సందర్భంలో తమ సమాజంప్రజలకు హామీలు, ఆశలు కల్పించి ఓట్లు పొంది, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ కులస్థులను అలక్ష్యం చేస్తూ వచ్చారని విషాధం వ్యక్తం చేస్తూ వచ్చారు. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, హొరనాడు ప్రాంతాల్లో బెస్తలను మొగవీరలుగా పిలుస్తారని, సుమారు 8 లక్షల మంది ఉన్నారని తెలిపిన ఆయన, 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, నాలుగు ఎంపీ క్షేత్రాల్లో తమ బెస్త కులస్థుల ఓటర్లే గెలుపు, ఓటములపై ప్రధాన పాత్ర వహిస్తున్నారని, ఉత్తర కర్ణాటకలో కలబుర్గి, యాదగిరి, రాయచూరు, బళ్లారి, విజయపుర జిల్లాల్లో సుమారు 14 అసెంబ్లీ, 3 ఎంపీ క్షేత్రాల్లో ఎన్నికల్లో కీలకపాత్ర పోషించే ఓటర్లు ఉన్నారన్నారు. ఈ సందర్భంలో సంఘం నాయకులు పంపాపతి, యమునీష్ తదితరులు పాల్గొన్నారు.

